క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోదాడరూరల్ : మండల పరిధిలోని అల్వాల పురం, దోరకుంట, చిమిర్యాల, మంగళితండా, నల్లబండగూడెం, రెడ్లకుంట, తమ్మరలో బుధ వారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు రూరల్ ఏఈ శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శాంతినగర్ 132 కేవీ ఎస్ఎస్ నందు మరమ్మతులు చేస్తునందున విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఆయన తెలిపారు. వినియోగదారులు, వ్యాపార, పరిశ్రమల వారు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు

'ఆదర్శ'లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

మునగాల : మండల కేంద్రంలో తెలంగాణ ఆదర్శపాఠశాలలో 2024-25వ విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతి నుంచి పదో తరగతిలో ప్రవేశాలకు ఈనెల 12 నుంచి వచ్చే నెల 22వ తేదీ లోపు ఆన్‌లైన్ దరఖాస్తుల చేసుకోవాలని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ మద్దూరి సాయిఈశ్వరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతిలో 60సీట్లు, ఏడు నుంచి పదోతరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలపి పేర్కొన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఏప్రిల్ 1న హాల్ టికెట్లను డౌన్‌లో చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. స్థానిక మోడల్ స్కూల్‌లో ఈ ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ప్రవేశపరీక్ష కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి కోరారు.

ఇసుక టిప్పర్ల పట్టివేత

హుజూర్‌నగర్ : అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న రెండు టిప్పర్లను పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. హెడ్ కానిస్టేబుల్ రాములు నాయక్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం తెల్లవారు ఝామున బ్లూకోట్ సిబ్బంది వేపలసింగారం రోడ్డులో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇసుక రవాణ చేస్తున్న రెండు టిప్పర్లు కనిపించాయి. ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలంలోని కంచెల గ్రామంలో ఇసుక లోడ్ చేసుకొని హుజూర్ నగర్‌లో ఎక్కువ ధరకు విక్రయించేందుకు వస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. టిప్పర్ డ్రైవర్లు ఆకుల మురళి, గుడేపుడి నర్సింహారావులపై చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

కొనసాగుతున్న వృత్తి నైపుణ్య శిక్షణ

నడిగూడెం : మండల పరిధిలోని వల్లాపురంలో న్యాక్ సహకారంతో భవన నిర్మాణ కార్మికులకు నిర్వహిస్తున్న వృత్తి నైపుణ్య శిక్షణ మంగళ వారం ఐదో రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా ట్రైనర్ మామిడి కరుణ సాగర్ భవన నిర్మాణంలో మెళకువలపై భవన నిర్మాణ కార్మికులకు ప్రయోగపూర్వకంగా శిక్షణ ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ గుండ్ల పల్లి బుచ్చిరాములు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల గడువు పొడిగింపు

గరిడేపల్లి : తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అడ్మిషన్ల గడువు బుధవారం వరకు పొడిగించినట్లు కోఆర్డినేటర్ చత్రునాయక్ తెలిపారు. కనీస అర్హత ఉన్నవారు లేదా టెన్త్ పాసైన వారు ఓపెన్ ఇంటర్‌ను ఒకే ఏడాదిలో పూర్తి చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా వెంకటేశ్‌యాదవ్

మేళ్లచెరువు : స్పోర్ట్స్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఎస్ఎస్ఎఫ్) రాష్ట్ర అధికార ప్రతినిధిగా మేళ్లచెరువు మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన జక్కుల వెంకటేష్ యాదవ్ నియమితులయ్యారు మంగళవారం హైదరాబాద్‌లోని ఓయూలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజు నియామకపత్రం ఆయనకు అందజేశారు. అదే విధంగా యువ క్రీడాకారులకు మార్గదర్శంగా ఉంటూ వారి కి తగిన సలహాలు, సూచనలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. నియామకంపై క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి

చిలుకూరు : గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై ఆశా వర్కర్లు జాగ్రత్తగా ఉండాలని డాక్టర్ నవ్య అన్నారు. మంగవారం చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా డేలో పాల్గొని మాట్లాడారు. ఆశా వర్కర్లు సీజనల్ వ్యాధులపై గ్రామాల్లో ప్రజలకు చైతన్యం కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బడి బయట ఉన్న పిల్లలను బడికి పంపాలి

నడిగూడెం : బడి బయట ఉన్న పిల్లలను బడికి పంపాలని సీఆర్‌పీ నందిగామ రామారావు కోరారు. మంగళవారం మండల పరిధిలోని రత్నవరంలో నిర్వహించిన బడి బయట ఉన్న పిల్లల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంటింటికి తిరుగుతూ పిల్లలను గుర్తించ వారిని బడిలో చేర్పాలని కోరారు.

వైభవంగా స్వామివారి శోభాయాత్ర



హుజూర్‌నగర్ : శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



శోభాయాత్రలో స్వామికి హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

హుజూర్‌నగర్ : ధనుర్మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీవేణుగోపాల శ్రీసీతారామ చంద్ర స్వామి దేవాలయంలో మంగళవారం స్వామివారి శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు తదుపరి దేవాలయంలో ఉన్న 9 రకాల ఇత్తడి వాహనాలపై దేవతా మూర్తులను, అమ్మవార్లలను అందంగా అలంకరించి పుర వీధులలో విద్యుత్‌కాంతుల మధ్య 108 కాగడాలతో ఊరేగింపు నిర్వహించారు. వేలాదిగా భక్తులు, మహిళలు మంగళ హారతులతో శోభాయాత్రలో స్వామికి స్వాగతం పలికారు. స్వామివారి పెద్దగరుడ వాహనాన్ని మోసేందుకు భక్తులు పోటీ పడ్డారు. గత రాత్రి నుంచే పురవీధులన్ని రంగ వల్లులతో తీర్చిదిద్దారు. మహిళా భక్తుల కోలాటాలతో, గోవింద నామ స్మరణతో వీధులన్నీ మార్మోగాయి. పాత బస్టాండు వద్ద పండితులు వేద పఠనంతో ఎదుర్కోలు మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, అధికారులు, పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతల పంపిణీ

మునగాల : ఆయోధ్య నుంచి తీసుకువచ్చిన అక్షింతలను మంగళవారం మండలంలోని బరాఖత్‌గూడెంలో గ్రామపెద్దలు, పురోహితులు, భక్తులు ఇంటింటికీ పంపిణీ చేశారు. మొదటగా అక్షింతలను అభయాంజనేయ స్వామి ఆలయంలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మండలంలోని తాడువాయిలోనూ ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కొప్పుల వీరమ్మ, గ్రామపెద్దలు గడ్డం చంద్రారెడ్డి, కుందూరు జనార్దన్‌రెడ్డి, నరాల వెంకటేశ్వరరావు, దేవరం నర్సిరెడ్డి, ఇనుగుర్తి వీరాచారి, కమలాచారి, అన్నెం శ్రీనివాసరావు, గ్రామ పురోహితులు వారణాసి బుచ్చిరామయ్య శాస్త్రి, ఆలయ అర్చకులు వెంకటేశ్వర శర్మ, భద్రరాజు కృష్ణప్రసాద్, ఆంజనేయులు, దల్వాయి సందీప్, లొడంగి సాయి, భద్రంరాజు లక్ష్మింబాయమ్మ, ఎలగందుల ఉపేందర్, పావని పాల్గొన్నారు.

శ్రీరామ అక్షింతల కలశాల ఊరేగింపు

చిలుకూరు : చిలుకూరులో శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ఆధ్వర్యంలో గ్రామాలకు పంపిన యాగ ఫలం అక్షింతల కలశాలను మంగళవారం గ్రామంలో ఘనంగా ఊరేగించారు.పాత చిలుకూరులోని చెన్నకేశవ, శ్రీ కోదండరామాలయం, కొత్త



చిలుకూరు : అక్షింతల కలశాలను ఊరేగిస్తున్న భక్తులు

చిలుకూరులోని రామాలయం, అభయాంజనేయ, వీరాంజనేయ స్వామి దేవాలయాల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం ఇంటింటికి అంక్షితలు పంపిణీ చేయనున్నట్లుగా ఆలయ పూజారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల కేంద్రంలో ఆయోధ్య నుండి తీసుకువచ్చిన అక్షింతలను మంగళవారం మహిళలు ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పైడిమర్రి శైలజ, సుజాత, సునీత, వనజాత, నాగమ్మ, శోభ, నాగమణి, పుల్లమ్మ, జానకమ్మ రాగిరెడ్డి, రాగిరెడ్డి, మంగమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లిలో ఇటీవల మృతిచెందిన సీపీఎం సీనియర్ నాయకుడు అయితగాని పెద్దవెంకన్న కుటుంబానికి సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. పెద్ద వెంకన్న ప్రజా సమస్యలపై పోరాటంలో గ్రామశాఖ అధ్యక్షుడిగా, మండల నాయకుడిగా ఎంతో కృషి చేశాడని మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు జగన్ మోహన్‌రెడ్డి, జిల్లాకమిటీ సభ్యులు పాండు, మండల కార్యదర్శిబాబు, సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్‌రన్‌మియా, కె.వెంకటరెడ్డి, రాము, లింగయ్య, ఇ.వెంకటరెడ్డి,సీతమ్మ,భాస్కర్‌గౌడ్, శివ, నాగ.ఉషా పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న సీపీఎం నాయకులు

సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకుందాం

కోదాడరూరల్ : మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకుందామని నూతనంగా ఎన్నికైన ఎంపీపీ మల్లెల రాణి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాయలంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను సాధ్యమైనంతవరకు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పలువురు ఎంపీటీసీలు సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లెల రాణి, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారిశేషు, ఎంపీడీఓ విజయశ్రీ, పీఆర్ఏఈ రాము, ఎంపీఓ పాండు రంగన్న, ఏఓ రజిని, ఎలక్ట్రికల్ ఏఈ శ్రీనివాస రావు, ఆర్ఐ వెంకటనగేష్, రవి, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు ఉన్నారు.



సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్న ఎంపీటీసీ కోటేశ్వరరావు

దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందజేత



దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందజేస్తున్న డీఎం

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి మండలాల దివ్యాంగులకు మిర్యాలగూడ ఆర్టీసీ డీపో మేనేజర్ బొల్లెద్దు పాల్ ఉచిత బస్‌పాసులను అందజేశారు. అనంతరం డీఎం మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ దివ్యాంగులకు ఆర్థిక సేవలను అందించడంతో పాటు ఉచిత బస్‌పాసులను అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జయబాబు, కమిషనర్ వెంకటేశ్వర్లు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ బట్టు మధు, సభ్యులు కొణతం సీతారాంరెడ్డి, నాగయ్య, శ్రీరాంరెడ్డి, క్రాంతికుమార్, రామస్వామి, సత్యనారాయణ, సూర్యనారాయణరెడ్డి, రమేష్‌బాబు, రంగారెడ్డి, సైదులు, కండక్టర్లు సోమయ్య, వెంగల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా రాంబాబు

మునగాల : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీయస్) మునగా మండల అధ్యక్షుడిగా నూకపంగు రాంబాబు మాదిగను ఎన్నుకున్నారు. మంగళశారం మండలంలోని బరాఖత్‌గూడెంలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్రకోర్ కమిటీ సభ్యుడు, కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతా బాబు మాదిగ రాంబాబుకు నియామక పత్రం అందజేసి మాట్లాడారు. ఎమ్మార్పీయస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు గ్రామాల్లో కమిటీ పునర్నిర్మాణం చేస్తామని తెలిపారు. ఏబీసీడీ వర్గీకరణ సాధన కోసం డప్పు, చెప్పు పెన్షన్ సాధించుకోవడానికి పాపన్న ఏ పిలుపునిచ్చిన ఉద్యమం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లేటి లక్ష్మణ్‌మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య మాదిగ, సంఘం నాయకులు నాగయ్య , నాగయ్య, మారయ్య, గోపయ్య, వినయ్, కనకయ్య, మధు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



రాంబాబుకు నియామకపత్రం అందజేస్తున్న చింత బాబుమాదిగ

గీతకార్మికుల కుటుంబాలకు అండగా ఉంటా



గీతకార్మికుడిని పరామర్శిస్తున్న కేఎల్ఎన్ ప్రసాద్

కోదాడరూరల్ : కల్లుగీత కార్మికుల కుంటుంబాలకు ఏ కష్టమొచ్చిన అండగా ఉంటానని కౌండిన్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో ఆర్డినేటర్ కేఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దోరకుంటకు చెందిన గీత కార్మికుడు ఎడవల్లి వాసు తాటిచెట్టుపై నుంచి పడి గాయాలుపాలు కాగ ఆయనను కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో పరామర్శించారు. గాయపడిన కార్మికుడికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎక్స్‌గ్రేషియాను ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో వెంటనే వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. అదే విధంగా తనవంతుగా కూడా సహాయ సహకారాలు అందజేస్తానని, ఎక్సైజ్ అధికారులు ఎక్స్‌గ్రేషియాకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించాలని ఆయన కోరారు. ఆయన వెంట ఐల రమేష్‌గౌడ్, కృష్ణగౌడ్ ప్రారంభించారు.

కాలుష్యాన్ని నియంత్రించాలని వినతి

మఠంపల్లి : మండల కేంద్రమైన మఠంపల్లిలోని స్థానిక రైస్‌మిల్లు నుంచి వస్తున్న, మసి, బూడిద కాలుష్యాన్ని నియంత్రించాలని కోరుతూ వరల్డ్ హ్యూమన్ రైట్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు మనోహర్, బీజేపీ మండల నాయకులు అబ్బగాని భాస్కర్‌లు స్థానిక తహసీల్దార్ మంగకు మంగళ వారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కూడా రైస్‌మిట్లు నుంచి వస్తున కాలుష్యంతో పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నామని వెంటనే నియంత్రించాలని మిల్లు యజమాన్యాన్ని , అధికారులను పట్టించుకోలేదన్నారు. దీంతో స్థానిక ప్రజల సంతకాలతో కూడిన ఫిర్యాదును తహసీల్దార్‌తో పాటు కలెక్టర్, కాలుష్యనియంత్రణ మండలి హైదరాబాద్, హెచ్ఆర్‌సీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఉప్పల కాంతారెడ్డి జీవితం ఆదర్శనీయం

మునగాల : సీపీఎం సీనియర్ నాయకుడు ఉప్పుల కాంతారెడ్డి జీవితం ఆదర్శనీయమని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర రావు తెలిపారు.మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన కాంతారెడ్డి ప్రథమ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంతారెడ్డి చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వామపక్ష భావాలు కలిగిని కాంతారెడ్డి కార్యకర్త స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎదిగారన్నారు. పదేళ్ల పాటు మునగాల సర్పంచ్‌గా 25ఏళ్లపాటు పీఏసీఎస్ చైర్మన్‌గా, ఐదు దశాబ్దాల పాటు మునగాలలో ఎస్ -33 ఎత్తిపోతల పథకం చైర్మన్‌గా పనిచేశారన్నారు. ఆయన ఆశయసాధన కోసం ప్రతి కార్యకర్త కృషిచేయాలని వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌలుదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ సైదా, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు దేవరం వెంకట్‌రెడ్డి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆరె.రామకృష్ణారెడ్డి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, శాఖా కార్యదర్శి కిన్నెర వెంకయ్య, శ్రీనివాసరెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, పిచ్చమ్మ, రామచంద్రయ్య, వెంకట్, వెంకన్న పాల్గొన్నారు.

కోదాడఅర్బన్ : మునగాల పరగణ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత సీపీఎం సీనియర్ నాయకుడు



కోదాడఅర్బన్ : వర్ధంతి సభలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి నాగార్జునరెడ్డి

కామ్రేడ్ ఉప్పుల కాంతారెడ్డి జీవితం ఆదర్శమని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని సుందరయ్య భవన్‌లో కామ్రేడ్ ఉప్పల కాంతారెడ్డి ప్రథమ వర్ధంతి సభ పట్టణ సీపీఎం కార్యదర్శి మిట్టగడుపుల ముత్యాల అధ్యక్షతన నిర్వహించారు ఈ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కోదాడ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమంపైన జరుగుతున్న దాడులు, దౌర్జన్య ఎదిరించి పార్టీని కాపాడటంలో కాంతారెడ్డి ముఖ్యమైన పాత్ర పోషించారన్నారు. నిరంతరం పేదల కోసం, రైతాంగం సమస్యలపై ప్రతిఘటన పోరాటాలకు నాయకత్వం వహించడంలో ఆయన పాత్ర గొప్పదన్నారు. అందుకే ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కొలిశెట్టి యాదగిరిరావు, గోపి, సైదులు, ములకలపల్లి రాములు, బసవయ్య, వెంకటరెడ్డి, సత్యనారాయణ, రాములు, సూర్యానారాయణ, డాక్టర్ ఉప్పల శ్రీనివాసరెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు పాల్గొన్నారు. అంతకు ముందు కాంతారెడ్డి చిత్రపటానికి అతిథులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



మునగాల : కాంతారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : తెలంగాణ సాయుధ పోరాట యోధులు సీపీఎం నాయకుల ఉప్పల కాంతారెడ్డి ప్రథమ వర్ధంతిని హుజూర్‌నగర్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంతారెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎస్ పాండు, పల్లె వెంకటరెడ్డి, బ్రహ్మం , శ్రీను, యోనా, మురళి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలం పాటలో రూ.13,54,640 ఆదాయం

హుజూర్‌నగర్ : ఎక్సైజ్ అధికారుల దాడుల్లో పట్టుబడ్డ వాహనాల బహిరంగ వేలం పాట ద్వారా రూ 13,54,640 ఆదాయం లభించింది. నియోజక వర్గంలో ఎక్సైజ్ దాడుల్లో పట్టుబడ్డ వాహనాల బహిరంగ వేలం పాట మంగళవారం హుజూర్‌గనర్‌లోని ఎక్సైజ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టుబడిన 42 వాహనాల వేలానికి ప్రభుత్వం రూ 6,91,000లు ధర నిర్ణయించింది. కాగా ఈబహిరంగ వేలం పాట ద్వారా రూ 11,48,000లు, జీఎస్టీ ద్వారా రూ 2,06,640ల ఆదాయం లభించింది. ఈ మొత్తం ఆదాయం రూ 13,54,640లను ప్రభుత్వ ఖజానాకు జమచేసినట్లు ఎక్సైజ్ సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి అనిత, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రపాలకుడికి ఘనంగా ఆకుపూజ

హుజూర్‌నగర్‌రూరల్ : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మండలంలోని బూరగడ్డలో ఉన్న శ్రీశాలమ్లీకంద ఆదివరహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో క్షేత్రపాలకుడికి మంగళవారం ఆకుపూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో తెల్లవారుజామున సుప్రభాత సేవ, ఆరాధన, క్షేత్రపాలకుడికి పంచామృతాలతో అభిషేకం, ఆకుపూజ, అష్టోత్తర శతమావళి సహస్ర నామ ఫల పుష్పార్చన, గోత్రనామార్చన, ఆరగింపు, మంగళాశాసనం, పాశుర ఉచ్ఛరణ, తీర్థప్రగోష్టి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈవో ఎంపి లక్ష్మణరావు, అర్చకులు హరిష్‌కుమార్ చార్యులు, దర్మకర్త సురభి కుషల్, యరగాని రామస్వామి, రాగం లింగయ్య, గురవయ్య, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



ఆంజనేయస్వామికి ఆకుపూజ నిర్వహిస్తున్న అర్చకులు

ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదానం

కోదాడఅర్బన్ : పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలోని శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పంచామృతాలతో పాటు సింధూరంతో అభిషేకం చేశారు. అనంతరం ఆకుపూజ చేసి పుష్పాలంకరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో దాతల సహకారంలో అన్నదానం భక్తులకు చేశారు. ఈ కార్యక్రమంలో దాతలు కొత్తనాగేశ్వరరావు, ఉమా, కొల్లు వీరయ్య, పద్మావతి, శ్రీనివాసరావు, పద్మావతి, అంజయ్య, హనుమంతరావు, రామారావు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు..

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్డులోని గాలి రమేష్ నాయుడు అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం న్యాయవాది కామిశెట్టి వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాసునాయుడు, బర్మవత్ సీతరాంసింగ్, గడ్డం సూర్యారెడ్డి, నాగరాజు, రంగారావు పాల్గొన్నారు.



కోదాడఅర్బన్ : అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



పాఠాలు బోధిస్తున్న విద్యార్థిని

కోదాడఅర్బన్ : పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఆ పాత్రలేగాకుండా కలెక్టర్, జిల్లా విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా వారు పోషించిన పాత్రలు ఆలరించాయి.ఈ కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమ అదికారి వంగపల్లి పద్మ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి



విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సర్పంచ్

గరిడేపల్లి : విద్యార్థులు మంచి విద్యనభ్యసించి సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని లక్ష్మీపురం సర్పంచ్ కుసుమ వెంకటమ్మశ్రీనివాస్‌రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరూ ప్రైవేట్ పాఠశాలల దీటుగా రాణించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాబునాయక్, అరుణ పాల్గొన్నారు.

నేడు అక్షర సంక్రాంతి సంబరాలు

సూర్యాపేటటౌన్ : సూర్యాపేట పట్టణంలోని మినీ ట్యాంక్‌బండ్ వద్ద నేడు (బుధవారం) అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్షర సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో అక్షర సంక్రాంతి సంబరాల కరపత్రాలు ఆయన విడుదల చేసి మాట్లాడారు. ఈ సంబరాల్లో భాగంగా ముగ్గుల పోటీలు, కోలాటం, గాలిపటాలు ఎగురవేయుట, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసు కీర్తనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం 4గంటలకు సంబరాలు ప్రారంభమవుతాయన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 70362 59911ను సంప్రదించాలన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

పెంచికల్‌దిన్నకు ఆర్టీసీ బస్సు నడిపించాలని డీఎంకు వినతి



డీఎంకు వినతిపత్రం అందజేస్తున్న క్రాంతికుమార్

నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామానికి ఆర్టీసీ బస్ నడిపించాలని కోరుతూ గ్రామ మాజీ సర్పంచ్, క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సుంకరి క్రాంతికుమార్ మిర్యాలగూడ డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ కొన్నేళ్ల నుంచి మిర్యాలగూడ నుంచి సూర్యాపేటకు పెంచికల్‌దిన్న, కల్లూరు, ముకుందాపురం, దాసారం గ్రామాలకు ఆర్టీసీ బస్సు రాకపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పెంచికల్‌దిన్నకు ఆర్టీసీ బస్సులను నడిపిస్తే ప్రజలు, విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు తదితరులున్నారు.

ఎంపీపీకి శుభాకాంక్షలు

కోదాడరూరల్ : కోదాడ ఎంపీపీగా నూతనంగా ఎన్నికైన మల్లెల రాణిని తన కార్యాయంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యాలయం సిబ్బంది మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని సమస్యలను పరిష్కరించాలని అందుకు తమ సహాయ సాకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మందలపు కృష్ణ కుమారిశేషు, సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ లిక్కి గుర్వమ్మ, నాయకులు శెట్టి విజయ్‌భాస్కర్, కరుణాకర్, మల్లెల పుల్లయ్య, సాధినేని అప్పారావు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన ఎంపీపీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు